Q.B.C. | 1 | 2 | 3 | 4 | 5 | 1 |

Booklet Code **A**

# SSI-T2

సమయం : 3 గంటలు మార్కులు : 100

## అభ్యర్థులకు సూచనలు

(సమాధానాలు ఇవ్వడానికి ముందు సూచనలు జాగ్రత్తగా చదవండి)

1. ఇది ప్రశ్నాపత్రం మరియు జవాబుపత్రం (ఆన్సర్ బుక్‌లెట్).
2. ఈ ప్రశ్నాపత్రం A, B విభాగాలను కలిగి ఉంటుంది.
3. విభాగం A లో 50 బహుళ ఐచ్ఛిక ప్రశ్నలు ఉంటాయి. వాటికి సమాధానాలను మీకు ఇచ్చిన విడి OMR పత్రంలో మాత్రమే నింపాలి. ప్రతి ప్రశ్నకు ½ మార్కు. తప్పు సమాధానానికి – 25% మార్కులు. 45 ని. సమయంలో విభాగం A ముగించినప్పుడు, దీని OMR ఇన్విజిలేటరకు ఇయ్యాలి.
4. విభాగం B లో వివరణాపేక్ష (Descriptive) ప్రశ్నలు ఉంటాయి. ఆయా ప్రశ్నలకు సమాధానాలను వాటికి కేటాయించిన స్థలంలోనే రాయాలి.
5. అభ్యర్థులకు ఎలాంటి అదనపు సమాధాన పత్రాలు ఇవ్వబడవు.
6. సమాధానాలను నీలం/నలుపు పెన్నుతో సహేతుకంగా రాయండి.
7. ఎలక్ట్రానిక్ పరికరాలు – సెల్‌ఫోన్, పేజర్, క్యాలిక్యులేటర్, వాచీలు, పెన్‌డ్రైవ్, హార్డ్‌డిస్క్, బ్లూటూత్ మరియు గణిత సంబంధ / Log Tables వంటివి పరీక్ష హాలులోనికి అనుమతించబడవు.
8. రఫ్ వర్క్‌ను ప్రశ్నాపత్రంలో ప్రత్యేకంగా ఇచ్చిన స్థలంలో మాత్రమే చెయ్యాలి.
9. పరీక్ష హాలు నుండి బయటికి వెళ్లేటప్పుడు ప్రశ్నాపత్రం మరియు జవాబుపత్రం (ఆన్సర్ బుక్‌లెట్) ఇన్విజిలేటర్‌కు ఇచ్చి వెళ్లాలి. లేనిచో చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారు.

**ఈ ప్రశ్నాపత్రం మరియు జవాబుపత్రం 50 + VI ప్రశ్నలకు గాను 21 పేజీలను + 2 రఫ్ వర్క్ పేజీలను + 1 టైటిల్ పేజీతో సహా మొత్తం 24 పేజీలను కలిగి ఉంటుంది.**



SSI-T2

6052969

www.sakshieducation.com

## విభాగం - A

25 Marks

ఈ క్రింది రచనలకు **సరియైన** రచయితను గుర్తించండి. (ప్రశ్న నం. 1 నుండి 10 వరకు)

1. రాజమ్మ రాజీరికం :

(1) మాలతీ చందూర్ (2) గూడూరి సీతారాం

(3) ఇల్లిందల సరస్వతి (4) గోగు శ్యామల

2. ఆంధ్రయోగులు :

(1) బిరుదురాజు రామరాజు (2) నండూరి సుబ్బారావు

(3) చెరబండ రాజు (4) సలంద్ర లక్ష్మీనారాయణ

3. తొక్కుడు బండ :

(1) వేముగంటి నరసింహాచార్యులు (2) కృష్ణమూర్తి యాదవ్

(3) పొట్లపల్లి రామారావు (4) శేషం లక్ష్మీనారాయణాచార్య

4. ఆంధ్రశబ్దచింతామణి :

(1) చెలమచర్ల రంగాచార్య (2) అహోబల పండితుడు

(3) నన్నయ (4) కేతన

5. జడకుచ్చులు :

(1) ఆచ్చి వేంకటాచార్యులు (2) శేషం లక్ష్మీనారాయణాచార్య

(3) జాషువా (4) రాయప్రోలు సుబ్బారావు

6. ఏకప్రాస శతపద్యమాలిక :

(1) పక్కి వెంకట నరసింహం (2) సూరోజు బాలనరసింహాచారి

(3) కౌకుంట్ల నారాయణరావు (4) గౌరీభట్ల రఘురామ శాస్త్రి

7. వర్షయోగము :

(1) గంగుల శాయిరెడ్డి (2) ముద్దు రామకృష్ణయ్య

(3) సుద్దాల హనుమంతు (4) మామిండ్ల రామగౌడు



www.sakshieducation.com

8. ప్రపంచపదులు :

(1) ముకురాల రామారెడ్డి
(2) సి. నారాయణరెడ్డి
(3) బాపు రెడ్డి
(4) ఉండేల మాలకొండారెడ్డి

9. వేణుగోపాల శతకం :

(1) గుమ్మన్న గారి లక్ష్మీనరసింహ శర్మ
(2) గడిగె భీమకవి
(3) నంబి శ్రీధర రావు
(4) శ్రీపతి భాస్కర కవి

10. గాంధీతాత శతకం :

(1) శిరశినగల్ కృష్ణమాచార్యులు
(2) టి.వి. నారాయణ
(3) కంచర్ల గోపన్న
(4) దున్నఈద్దాసు

ఈ క్రింది పదాలకు **సరైన** సంధులను గుర్తించండి. (ప్రశ్న నం. 11 నుండి 18 వరకు)

11. ఒక్కొక్క :

(1) యడాగమ సంధి
(2) ద్విత్వ సంధి
(3) ద్విరుక్తటకార సంధి
(4) గుణ సంధి

12. అణ్వస్త్రం :

(1) అణువు + అస్త్రం
(2) అణు + అస్త్రం
(3) అణ్వ + అస్త్రం
(4) అ + అస్త్రం

13. ఏమున్నది :

(1) ఏమి + యున్నది
(2) ఏమి + వున్నది
(3) ఏమి + ఉన్నది.
(4) ఏమియు + ఉన్నది

14. అచ్చోటు :

(1) ఉత్వ సంధి
(2) త్రిక సంధి
(3) యణాదేశ సంధి
(4) టుగాగమ సంధి

15. బట్టబయలు :

(1) వృద్ధి సంధి
(2) పుంప్వాదేశ సంధి
(3) రుగాగమ సంధి
(4) ద్విరుక్తటకార సంధి



www.sakshieducation.com

16. మహోద్యమం :

(1) మహద్ + ఉద్యమం (2) మహో + ఉద్యమం

(3) మహా + ఉద్యమం (4) మహత్ + ఉద్యమం

---

17. మావిడాకులు :

(1) మావిడి + ఆకులు (2) మా + విడాకులు

(3) మావి + డాకులు (4) మావిడ + ఆకులు

---

18. పూచెనుగలువలు :

(1) చకార సంధి (2) శ్చుత్వ సంధి

(3) సరళాదేశ సంధి (4) త్రిక సంధి

---

19. కొంపంత :

(1) అకార సంధి (2) ఉకార సంధి

(3) ఇకార సంధి (4) హల్సంధి

---

20. అత్యవసరం :

(1) అతి + అవసరం (2) అత్య + అవసరం

(3) అత్యంత + అవసరం (4) ఆత్య + అవుసరం

---

ఈ క్రింది సమాసానికి **సరైన** విగ్రహ వాక్యాన్ని గుర్తించండి.

21. మూడు రోజులు :

(1) మూడైన రోజులు (2) మూడు సంఖ్యగల రోజులు

(3) మూడు అనే రోజులు (4) మూడు వలన రోజులు

---

22. ఊరుపల్లెలు :

(1) ఊరును పల్లెలును (2) ఊరు పల్లె

(3) ఊరితో పల్లె (4) ఊరినందు పల్లె

---

www.sakshieducation.com

23. మంచిబట్టలు :

(1) మంచివైన బట్టలు (2) మంచుబట్టలు

(3) మంచియందు బట్టలు (4) మంచివి బట్టలు

---

24. అజ్ఞానాంధకారం :

(1) అజ్ఞానము వలన అంధకారం (2) అజ్ఞానం అనెడి అంధకారం

(3) అజ్ఞానం చేత అంధకారం (4) అజ్ఞానం యొక్క అంధకారం

---

25. కూరగాయలు :

(1) కూరలును కాయలును (2) కూరలు మరియు కాయలు

(3) కూర యొక్క కాయలు (4) కూర వలన కాయలు

---

26. నా పాట :

(1) నా యొక్క పాట (2) నా చేత పాట

(3) నా వలన పాట (4) నాయందు పాట

---

27. నగరారణ్యము :

(1) నగరమనెడి అరణ్యము (2) నగరమునందు అరణ్యము

(3) నగరములో అరణ్యము (4) నగరమైన అరణ్యము

---

ఈ క్రింది పదాలకు **సరియైన** అర్థాలను గుర్తించండి. (ప్రశ్న నం. 28 నుండి 34 వరకు)

28. కందుకము :

(1) నుయ్యి (2) గొయ్యి (3) చెరువు (4) కాలువ

---

29. శిఖ :

(1) సిగ (2) కాలి అందె (3) మువ్వలు (4) జడ కుచ్చులు

---

30. మరాళము :

(1) బాతు (2) హంస (3) కొంగ (4) నెమలి

---

31. కామారి :

(1) విష్ణువు (2) శివుడు (3) బ్రహ్మ (4) ఆంజనేయుడు

---

www.sakshieducation.com

32. జడాశయుడు :

(1) జడమైన మనస్సుగలవాడు (2) జపం చేయువాడు

(3) చైతన్యంకలవాడు (4) ఇతరులకు మేలు చేయువాడు

---

33. వాలుగంటి :

(1) కలువ రేకులు గల స్త్రీ (2) చేపకన్నులు గల స్త్రీ

(3) పెద్ద కన్నులు గల స్త్రీ (4) పద్మము వంటి కన్నులు గల స్త్రీ

---

34. కొంగుపసిడి :

(1) కూడ బెట్టిన బంగారం (2) కొంగున మూటగట్టిన బంగారం

(3) జేబులోని బంగారం (4) చేతిలోని బంగారం

---

క్రిందివానిలో జాతీయాలను గుర్తించండి. (ప్రశ్న నం. 35 నుండి 42 వరకు)

35. (1) తిరగబడు (2) నూరిపోయు (3) మాటవిను (4) మనస్సు చెదురు

---

36. (1) ఆకాశంలో చంద్రుడు (2) ముక్కతెగిపడ్డట్లు

(3) తాడు తెగినట్లు (4) వాన మబ్బులు

---

37. (1) ఏ ఎండకు ఆ గొడుగు (2) ఏ ఊరికి ఆవూరు

(3) ఎవరికి వాళ్ళు (4) భూమి పై కాలుష్యం

---

38. (1) మూలస్తంభం (2) దేవదండం (3) రాతిస్తంభం (4) భుజస్కంధం

---

39. (1) చెదిరిన తల (2) పగిలిన తల (3) వండిన కుండ (4) పగిలిన కుండ

---

40. (1) కాళ్ళు కడుగు (2) మెతుకు విదిల్చు (3) పాలు పోయు (4) నీళ్ళునములు

---

41. (1) మనసుకుకళ్ళెం (2) వలపులకళ్ళెం (3) చూపులగుర్రం (4) ఇంటికి గొళ్ళెం

---

42. (1) కాగితం మీది రాత (2) బండమీది రాత (3) కుండ మీది రాత (4) తలమీద మోత

---



www.sakshieducation.com

ఈ క్రింది సుప్రసిద్ధ వాక్యాలు (కొటేషన్స్) ఎవరివో గుర్తించండి. (ప్రశ్న నం. 43 నుండి 50 వరకు)

43. అంధకారమైన అజ్ఞానమేనలుపు.

(1) అనుమాండ్ల భూమయ్య (2) మామిండ్ల రామగౌడు

(3) ఇరివెంటి కృష్ణమూర్తి (4) కులశేఖర రావు

44. అప్పువడ్డది సుమీ భరతావని వీని సేవకున్.

(1) జాన్ కవి (2) జాలా రంగకవి (3) జాషువా (4) జ్ఞానానందకవి

45. చుక్కలు తల పూవులుగా.

(1) మొల్ల (2) రంగాజమ్మ (3) ముద్దుపళని (4) దార్ల సుందరమ్మ

46. తనకోపమె తనశత్రువు.

(1) తిమ్మన (2) తిక్కన (3) పెద్దన (4) బద్దెన

47. నగరం అర్థంకాని రసాయన శాల.

(1) అనిశెట్టి సుబ్బారావు (2) జ్వాలా ముఖి

(3) అలిశెట్టి ప్రభాకర్ (4) నిఖిలేశ్వర్

48. కాకతీయుల కంచు గంట మ్రోగిననాడు.

(1) సినారె (2) దాశరథి (3) తిలక్ (4) శ్రీశ్రీ

49. నా హృదయంలోని పేదరికాన్ని సమూలంగా తొలగించు ప్రభూ.

(1) సుబ్రహ్మణ్య భారతి (2) శరత్‌చంద్ర ఛటర్జీ

(3) బంకించంద్ర ఛటర్జీ (4) రవీంద్రనాథ్ ఠాగూర్

50. కోపంబు చే నరుల్ క్రూరాత్ములగుదురు.

(1) రామప్ప వరకవి (2) రామదాసు

(3) దాసు శ్రీరాములు (4) యాగంటి లక్ష్మణ కవి

www.sakshieducation.com